ప్రజాశక్తి

మంగళవారం 9 జులై 2024 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద ట్రాక్టర్లు





అల్ట్రాటెక్' వద్ద హైటెన్షన్

- యాజమాన్య వైఖరిపై బూదవాడ గ్రామస్తుల ఆందోళన
- పోలీసుల లాఠీఛార్జి, 26 మందికి గాయాలు
- బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ
- క్షతగాత్రులకు మంత్రి, ఎంపి పరామర్శ



ఫ్యాక్టరీ వద్ద మోహరించిన పోలీసులు



పగిలిన కార్యాలయం అద్దాలు



పోలీసుల లాఠీఛార్జిలో గాయపడిన గ్రామస్తుడు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో సోమవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమంటూ బూదవాడ గ్రామస్తులు ఆదివారం రాత్రి వరకు ఫ్యాక్టరీ ముందు నిరసన తెలిపారు. క్షతగాత్రుల్లో కొంతమంది ఇంకా మృత్యువుతో పోరాడుతుండటంతో తిరిగి సోమవారం ఉదయం 500 మంది వరకు గ్రామస్తులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ మెయిన్ గేటును ట్రాక్టర్‌తో ఢీకొట్టి కొంతమంది లోపలికి ప్రవేశించారు. ఆయా కార్యాలయాల్లోని ఫర్నీచర్, కంప్యూటర్, ల్యాప్ ట్యాప్, కిటికీలు, డోర్‌లను ధ్వంసం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామస్తులపై లాఠీఛార్జి చేయడంతో 26 మందికి గాయాలయ్యాయి. ఇద్దరికి చేతులు విరిగాయి. అనంతరం అక్కడకు చేరుకున్న జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ బాధిత కుటుంబాలకు యాజమాన్యం ప్రకటించిన నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడు వెంకటేష్ భౌతికకాయాన్ని పోస్టుమార్టం అనంతరం బూదవాడకు తీసుకు రాగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ సందర్శించి నివాళులర్పించారు. పోలీసులు లాఠీఛార్జిలో గాయపడిన వారితో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ప్రమాదంలో గాయపడి ఆంధ్ర, మణిపాల్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ ఎంపి కేశినేని శివన్నాథ్ పరామర్శించారు. ... ప్రధాన వార్తలు మెయిన్, జిల్లా పేజీల్లో



బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు

తెలంగాణ సిఎంకు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం, విజయవాడ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. రోడ్డు మార్గాన్న మంగళగిరి సికె కన్వెన్షన్ హాల్‌కి వెళ్లారు. ఆయనతో పాటు పొంగులేటి శ్రీనివాసు, కొండ సురేఖ, బట్టి విక్రమార్క, దానం నాగేంద్ర, జైపాల్ రెడ్డి, డి.శ్రీధర్ బాబు, దీప దాసు ఉన్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ, పోలీస్ అధికారులు వారికి స్వాగతం పలికారు. వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు విజయవాడ నగరానికి చేరుకున్న రేవంత్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.





కృష్ణమ్మ ఒడిలోకి గోదావరి జలాలు

- పవిత్ర సంగమం వద్ద జలహారతి
- సారె సమర్పించిన మంత్రి నిమ్మల

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా వందల కిలోమీటర్లు ప్రయాణించిన గోదావరి జలాలు కృష్ణమ్మ ఒడిలోకి చేరాయి. ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ సమీపంలో పవిత్ర సంగమం వద్ద గోదావరి, కృష్ణా జలాలు కలిసే పవిత్ర సంగమం వద్ద రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు సోమవారం జలహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపి కేశినేని శివన్నాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులతో కలిసి పూజలు నిర్వహించి, సారె సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జలాలు వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో చేసిన గొప్ప ఆలోచనకు ప్రతిరూపం పట్టిసీమ అని పేర్కొన్నారు. 24 పంపుల్లో ప్రస్తుతం 17 పంపుల ద్వారా 6,100 క్యూసెక్కుల నీరు డెల్టాకు విడుదలవుతోందని, మిగిలిన పంపులను ఒకదాని తర్వాత మరొకటి పని చేయించి దాదాపు 8 వేల క్యూసెక్కుల నీరు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టిసీమకు రూ.1,300 కోట్లు వెచ్చించి 2015 నుంచి నాలుగేళ్లలో 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు 50 వేల కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. ప్రజలకు తాగు, సాగునీరు అందుతున్నాయంటే అందుకు పట్టిసీమ కారణమని పేర్కొన్నారు. ఆలమట్టి, జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆపై కృష్ణాడెల్టాకు నీరు రావాలంటే ఆగస్టు వరకు ఆగాల్సి వస్తుందని, ఈలోగా ప్రజలకు తాగునీరు, ఖరీఫ్ సాగుకు అవసరమైన సాగునీరు అందించేందుకు (మిగతా 2లో)

సమస్యల పరిష్కారమే కౌన్సిల్ అజెండా కావాలి



మాట్లాడుతున్న కాశీనాథ్, సత్యబాబు

- అతిసార ఘటనను తప్పుదారి పట్టించే రీతిలో అధికారులు
- మొగల్రాజపురంలో కలుషిత నీరుగా ల్యాబ్ ధ్రువీకరణ
- ప్రజాధనం దుర్వినియోగమయ్యేలా మేయర్ నిర్ణయాలు
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని, లేకపోతే కౌన్సిల్ లోపల, వెలుపల ఆందోళన చేయాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. ఈ నెల 10న విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న నేపథ్యంలో అజెండాలోని అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కౌన్సిల్ నిర్వహణ తదితర అంశాలపై సోమవారం గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి కాశీనాథ్ విలేకరులతో మాట్లాడారు. నీటి కాలుష్యం వల్ల విజయవాడలోని మొగల్రాజపురం, కండ్రిక ఏరియాల్లో అతిసార ప్రబలి తొమ్మిది మంది మృతిచెందారని, బాధిత ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. నీటి కాలుష్యం నూరు శాతం జరిగినట్లు గుంటూరులోని సంబంధిత ల్యాబ్ నిర్ధారించినా ఆ నివేదికను పక్కన పెట్టి, గుండె సంబంధించి, బిపి ఇతర రోగాల వల్ల వారు మృతిచెందినట్లుగా అధికారులు మాట్లాడటం బాధాకరమన్నారు. కృష్ణలంక, రాణిగారితోట తదితర ఏరియాల్లోని 60 శాతం మంది ప్రజలు నేటికీ కలుషిత నీటిని తాగుతున్నారని, శుద్ధి (మిగతా 2లో)



నందిగామ మండల పరిధిలోని కీసర జాతీయ రహదారి సమీపంలో ఇసుక స్టాక్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సైమ్య వార్త 8లో

ఇసుక స్టాక్ పాయింట్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

సమస్యల పరిష్కారమే కౌన్సిల్ అజెండా కావాలి

చేసిన కృష్ణాజలాలను అందించాలని కోరారు. చెత్త పన్నును పూర్తిగా రద్దు చేస్తూ రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని కోరారు. విజయవాడ నగరంలో 13 శాతం ప్రతి ఏటా ఆస్తి పన్ను పెంపు భారం వద్దని కౌన్సిల్‌లో అధికార వైసిపి తీర్మానం చేయాలన్నారు. రూ.14.56 కోట్ల అంచనా విలువ కల్గిన ఏడు అంశాలకు సంబంధించి ర్యాటిఫికేషన్ పేరుతో మేయర్ ఆమోదించేసుకోవడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు అప్రజాస్వామిక పద్ధతిలో వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మునిసిపల్ నిబంధనలను తుంగలో తొక్కి, గత కమిషనర్, ప్రజాప్రతినిధులు దిగువ స్థాయి అధికారులకు ఇష్టారాజ్యంగా పోస్టులిచ్చేశారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. నగర కమిషనర్ ఫేషీలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న డిఎస్‌ఎస్ శ్రీనివాస్‌కు ఆర్‌ఒ పోస్టు కేటాయించి, నిబంధనలకు విరుద్ధంగా కమిషనర్ పేషీలోనే పర్సనల్ సెక్రటరీగా విధులు నిర్వర్తించాలని గత కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని విఎంసిలోని పలువురు అధికారులు, ఉద్యోగులు సైతం తప్పుపడుతున్నట్లు కాశీనాథ్ వివరించారు. ఇతనిని ఆర్‌ఒగానే విధులు నిర్వర్తించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. పెరుగుతున్న పనిభారానికనుగుణంగా పారిశుధ్య కార్మికులను మరొక వెయ్యి మందిని తక్షణమే భర్తీ చేయాలని, అలాగే ప్రజాప్రతినిధులు, అధికారుల గృహాల్లో పని చేస్తున్న వందల మంది కార్మికులను పారిశుధ్యం పనికి వినియోగించి, కార్మికులపై పని భారం లేకుండా చూడాలని కోరారు. నిర్మాణాలు పూర్తి అయిన టిడ్కో గృహాలను సత్వరమే సదరు లబ్దిదారులకు కేటాయించి, వివిధ దశల్లో ఉన్న గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. వివిధ సమస్యలపై తమ పార్టీ తరుపున 24 ప్రతిపాదనలు, మరో మూడు ప్రశ్నలను అజెండాలోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సమగ్రమైన చర్చ ద్వారా సమస్యల పరిష్కారం దిశగా కౌన్సిల్ జరిపించాలని, లేకపోతే తమ పార్టీ తరుపున లోపల, వెలుపుల ఆందోళన చేయాల్సి వస్తోందని హెచ్చరించారు.

కృష్ణమ్మ ఒడిలోకి గోదావరి జలాలు

పట్టిసీమ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పట్టిసీమ నీళ్లతో తిరువూరు, నూజివీడు, మైలవరం తదితర ప్రాంతాల్లోని మెట్ట ప్రాంతాలన్నీ డెల్టాను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గతంలో పవిత్ర సంగమం ప్రాంతం హారతి కార్యక్రమాలతో ఎంతో కళకళలాడేదని, మళ్లీ ఈ ప్రాంతాన్ని అదే విధంగా నెలరోజుల్లో కళకళలాడేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి, సలహాదారులు వెంకటేశ్వరరావు, ఎస్‌ఈలు టిజెహెచ్ ప్రసాద్‌బాబు, ఉమామహేశ్వరరావు, ఇరిగేషన్ అధికారి కృష్ణారావు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడు రాజేష్

వర్ధంతి సభలో వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు



సభలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-గుడివాడ: వ్యవసాయ కార్మికుల సమస్యలపై మురాల రాజేష్ అలుపెరగని పోరాటాలు నిర్వహించారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్ ప్రథమ వర్ధంతి సభ సోమవారం గుడివాడ సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు అధ్యక్షతన జరిగింది. తొలుత రాజేష్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా చివరి క్షణం వరకు పోరాటాల గురించే రాజేష్ మాట్లాడేవారని తెలిపారు. అనారోగ్యాన్ని ఎదుర్కోవడానికి కూడా పట్టుదల, ధైర్యం కావాలని, మనస్థైర్యంతో ఎదుర్కొంటే ఎటువంటి అనారోగ్యమైనా పారిపోతుందని అన్నారు. ఎంతమంది ప్రలోభాలకు గురిచేసినా రాజేష్ తాను నమ్మిన సిద్ధాంతానికి చివరి వరకు కట్టుబడి పని చేశారని, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. లొంగని వ్యక్తి రాజేష్ అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజేష్ వ్యవసాయ రంగ సమస్యలపై పోరాడి భూస్వాములకు దడ పుట్టించారన్నారు. రాజేష్‌లో ఉన్న పట్టుదల, పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత పని చేయాలన్నారు. వర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కొంగర మేరిమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మధు తదితరులు పాల్గొన్నారు.



విఎంసికి 14 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్త ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఎ మహేష్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం కమాండర్ కంట్రోల్ రూమ్‌లో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ... ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ఇదొక మంచి అవకాశం అని అన్నారు. ప్రతి సోమవారం ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాల్లో తమ ఫిర్యాదులను తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 14 ఫిర్యాదులు అందగా. అందులో 3 ఇంజనీరింగ్ విభాగం, ఒకటి ప్రజారోగ్యం, 7 టౌన్ ప్లానింగ్, ఒకటి యు సి డి, ఒకటి రెవిన్యూ, ఒకటి ఎష్టబ్లిష్మెంట్ విభాగాలకు చెందిన ఫిర్యాదులు అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పీ రత్నావళి, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ రామమోహన రావు పాల్గొన్నారు.

నేడు స్టాండింగ్ కమిటీ నూతన సభ్యుల ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యుల ఎన్నికకు పోలింగ్ మంగళవారం జరుగుతుంది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అనంతరం గంటల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడిస్తారు. ఈ పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లపై ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (జనరల్), ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎ మహేష్ పర్యవేక్షించారు. నగరపాలక సంస్థ సెక్రటరీ కె వసంతలక్ష్మి, పోలింగ్ ఆఫీసర్స్ ఏర్పాట్లను పరిశీలించారు. కౌన్సిల్ హాలులో పోలింగ్ జరుగుతుంది. స్టాండింగ్ కమిటీకి సంబంధించిన ఆరుగురు నూతన సభ్యులను ఈ పోలింగ్‌లో కార్పొరేటర్లు ఎన్నుకోవాల్సి ఉంటుంది. 43 ఏళ్ల కార్పొరేషన్ చరిత్రలో స్టాండింగ్ కమిటీ నూతన సభ్యుల ఎన్నికకు ఇప్పుడే పోలింగ్ జరుగుతుండటం గమనార్హం. నగరంలోని మొత్తం 63 మంది కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. వాస్తవంగా 64 మంది కార్పొరేటర్లు కాగా, ఈఎన్నికలకు ముందు తూర్పునియోజకవర్గంలోని 11వ డివిజన్ కార్పొరేటర్ అయిన కేశినేని శ్వేతా చౌదరి తన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో 63 మంది కార్పొరేటర్లు మాత్రమే పోలింగ్‌లో పాల్గొంటారు. ప్రస్తుతం కౌన్సిల్‌లో 48 మంది కార్పొరేటర్లు అధికార వైసిపికి ఉండగా, 13 మంది టిడిపి కార్పొరేటర్లు ఉన్నారు. సిపిఎం ఒకరు ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయాల నేపథ్యంలో ఏదైనా ఊహించని రీతిలో...క్రాస్ ఓటింగ్ జరిగి...టిడిపి అభ్యర్థి గెలుపొందుతాడా లేక...కౌన్సిల్‌లో అత్యధిక సంఖ్యాబలం ఉన్న వైసిపి కార్పొరేటర్లు తమ అభ్యర్థులకే ఓట్లు వేస్తారా అనేది జోరుగా చర్చ జరుగుతుంది.

‘మీకోసం’లో 40 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బాధితులకు కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందించడం జరుగుతుందన్నారు. మొత్తం 40 అర్జీలు వచ్చినట్లు ఎస్పీ కార్యాలయం తెలిపింది. వాటి తీవ్రత ఆధారంగా వెంటనే విచారణ జరిపించి నిర్ణీత సమయంలోపల పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టామని ఎస్పీ తెలియజేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పి అద్నాన్ నయీం అస్మి

ప్రజల మన్ననలు పొందడం అభినందనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : కార్యాలయాలుకు వచ్చే ప్రజల సమస్యలు పరిష్కరించడం ద్వారా విధినిర్వహణలో మన్ననలు పొందం అభినందనీయమని ఆకునూరు సర్పంచ్ గోలి వసంతకుమార్ అన్నారు. ఆకునూరు గ్రామసచివాలయంలో గ్రేడ్-5 సెక్రటరీగా పనిచేసి పదోన్నతిపై పెద పారుపూడి మండలం పాములపాడు గ్రామసచివాలయ డీడీవో గా వెళుతున్న సీహెచ్ ఉమామహేశ్వరికి సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు సోమవారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామసచివాలయంలో సెక్రటరీగా ఉమమహేశ్వరి విశిష్ట సేవలందించారని కొనియాడారు. ఇన్చార్జ్ సెక్ర టరీ వెంకటసుబ్బారావు, వీఆర్వో వెంకటేశ్వరరావు, హెల్త్ సెక్రటరీ పార్వతి, శ్రీనివాసరా వు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఘంటసాల మండలం గోగినేనిపాలెం ఎంపీపీ స్కూల్లో వైఎస్సార్సీపీ నేత కుంపటి శరత్ బాబు ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు సర్పంచ్ సుశీల చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుశీల మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు కుంపటి శ్రీనివాసరావు, నేతలు అబ్బూరి నాగార్జున, బెజ్జంకి నాని, పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రైతులకు మేలు చేకూర్చడమే రైతు సేవా కేంద్రాల లక్ష్యమని బొడ్డపాడు గ్రామ సర్పంచి, రాష్ట్ర పంచాయతీ చాంబర్ కార్యదర్శి మూడే శివశంకర్ అన్నారు. సోమవారం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపునేని శివరాం ప్రసాద్ తో కలిసి రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతు సంక్షేమమే ధ్యేయంగా తొలి అడుగు ముందుకేసి రైతు సేవ కేంద్రాలను ప్రవేశపెట్టిందని అన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తిలి-ఉయ్యూరు : ఉయ్యూరు మండల పరిధి గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు సోమవారం తని ఖీలు చేసి రూ.8.19లక్షల జరిమానా విధించారు. ఆపరేషన్ ఈఈ డి.కష్ణనాయక్, వి జిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 36 బందాలుగా ఏర్పడి 2385 గహసర్వీసులు, 88 వాణిజ్య సర్వీసులు తనిఖీచేసి వాటిలో 274 సర్వీసులకు అదనపు లోడు 385 కిలోవాట్ మొత్తానికి రూ.7.70 లక్షలు, అనుమతి లేని కేటగిరీలు వాడుతున్న ఏడు గుర్తించి రూ. 19వేలు జరిమాన విధించినట్టు ఈఈ కష్ణానాయక్ తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యంకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్టు తెలిస్తే 944081 2362, 9440812363, 8331014951 సెల్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సబ్ డివిజన్ డీఈఈ ఎం.వి.వి. రామకష్ణ, రూరల్ ఎఈ ఎస్వీవీ సత్యానారాయణ, ఉయ్యూరు డివిజన్ పరిధి చల్లపల్లి, అవనిగడ్డ సబ్ డివిజన్ అధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు.

పండ్లు, చీరలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఏఎన్ఆర్ కాలేజీ రోడ్డు శాంతి వద్ధాశ్రమంలో వెనిగండ్ల రాము ఫౌండేషన్ సహకారంతో లింగం చిట్టిబాబు, కొనగళ్ళ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీతయ్య చేతుల మీదుగా వద్ధులకు సోమవారం చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఫౌండర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మెరుగు మాల శివరామకష్ణ, కోశాధికారి కొమరవోలు రామకష్ణ పాల్గొన్నారు.

అతిసార కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో జూలై 1 నుంచి చేపట్టిన ‘స్టాప్ డయేరియా క్యాంపెయిన్’ పటిష్టవంతంగా నిర్వహించాలని, జిల్లాలో ఎక్కడా డయేరియా కేసులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, వైద్య, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఐసిడిఎస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి డయేరియా నియంత్రణ కార్యక్రమం స్టాప్ డయేరియా నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో మున్సిపాలిటీల్లో వార్డు సచివాలయం ఎమినిటీస్ సెక్రటరీలు, గ్రామాల్లో వార్డు సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్లు వారి పరిధిలోని పైపులైనులన్నీ తనిఖీ చేశారని, గుర్తించిన లీకేజీలు అరికట్టి సర్టిఫికెట్ లు సమర్పించారని అధికారులు తెలుపగా, కలెక్టర్ వాటిని స్వయంగా ఈ సమావేశంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామాల్లో/ పట్టణాల్లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు రెగ్యులర్గా తనిఖీ చేసి, క్లీనింగ్ చర్యలు చేపట్టడంతో పాటు, క్లోరినేషన్ చేయాలని, తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు క్లీనింగ్ చేసినట్లు చుట్టుపక్కల వారితో సంతకం తీసుకోవడం, వారి ఫోన్ నెంబర్ నమోదు చేయడం జరగాలన్నారు.

ఉచిత ఇసుక విధానం అమలుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు తీసుకోవాల్సిన అవసరమైన చర్యలపై జాయింట్ కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గనులు, రవాణ, ఇరిగేషన్, ఏస్ఈబి, ఆర్డీవోలు, ఇతర అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. గనులు, రవాణ, భూగర్భ జల, ఎన్ఫోర్స్మెంట్, సంబంధిత శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనధికార ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఎస్ఈబి అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన ప్రదేశాలను గుర్తించాలని, అక్రమ మైనింగ్ అరికట్టుటకు నిఘా ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా, రెవెన్యూ డివిజన్ల స్థాయిల్లో కమాండింగ్ కంట్రోల్ రూమ్ లు, అదేవిధంగా సంబంధిత అధికారులతో కూడిన డివిజన్, మండల స్థాయి విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి జి.వెంకటేశ్వరరావు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, గనులశాఖ ఏడి ప్రతాపరెడ్డి, డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్, పాల్గొన్నారు.



ఉచిత ఇసుక విధానంపై సమీక్షిస్తున్న జెసి గీతాంజలి శర్మ

కోటి రూపాయలతో ఉడాయించిన మహిళ

ప్రజాశక్తి-గన్నవరం : అందినంత అప్పు చేసి కనబడకుండా తిరుగుతూ జనాలను బురిడీ కొట్టిస్తున్న మాయలాడి మారుతీ దేవి కథ ఇది. వివరాలలోకి వెళితే గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో గన్ను మారుతి దేవి తోటమాలిగా షుమారు నాలుగేళ్ల గా పనిచేస్తోంది. ఆమె తత్వం ఒక్కటే ఎంతటి వారినైనా సరే ఇట్టే బుట్టలో వేయగల చాణిక్యత ఉంది. దానితో కనబడిన వారి దగ్గర అందునంత అప్పు చేసింది. మారుతీ దేవి అప్పు చిట్టా షుమారుగా కోటి రూపాయలు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఆమెపై పిర్యాదులు చేయడంతో పోలీసులకు దొరకకుండా మారువేషంలో తప్పించుకుని తిరుగుతన్నట్లు బాధితులు తెలుపుతున్నారు. మారుతిదేవి పని చేసిన పల్లెర్లమూడి, బాపుల పాడు, కంకిపాడు మండలం పునాదిపాడు, మచిలీపట్నం జడ్పి కార్యాలయం, ప్రస్తుతం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేసిన సందర్భంగా చాలామంది దగ్గర లక్షల్లోనే అప్పులు చేసింది. వడ్డీ ఎంతైనా ఇస్తాననడంతో చాలామంది ఆమెకు అప్పు ఇచ్చారు. ఆశ్చర్యమేమంటే టి తేవడానికి వెళ్లి బడ్డీ కొట్టు వారి దగ్గర కూడా లక్ష అప్పు చేసింది. గతంలో కూడా ఆమెపై పలువురు కేసులు పెట్టగా ప్రస్తుతం అవి కోర్టుల్లో నడుస్తున్నాయి. ప్రస్తుతం కొంతమంది బాధితులు పాఠశాల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి చివరికి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఉన్న కేసుల్లో కోర్టు కేసులకు కూడా హాజరు కాకపోవడం, పాఠశాలకు మెడికల్ లీవ్ పెట్టి తప్పించికుని తిరుగుతున్నట్లు సమాచారం. కాగా ఆమెపై జిల్లా పరిషత్ సిఇఓకు ఫిర్యాదు చేయగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కృష్ణకుమారిని వివరణ కోరారు. ఎటువంటి లీవ్ లెటర్ ఇవ్వలేదని హెచ్ఎం తెలిపారు.

ఫైనాన్స్ ఏజెంట్ వేధిస్తున్నాడని మహిళ ఫిర్యాదు

ప్రజాశక్తి-గన్నవరం : టీవీఎస్ క్రెడిట్ ఫైనాన్స్ ఏజెంట్ గా పనిచేస్తున్న రమేష్ అనే వ్యక్తి లైంగికంగా, మానసికంగా వేదిస్తూ, ఒప్పుకోకపోతే నీ పేరు రాసి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ వేదింపులకు గురి చేస్తున్నాడని ఒక మహిళ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలలోకి వెళ్తే... టీవీఎస్ క్రెడిట్ ఫైనాన్స్ ఏజెంట్ గా వివిధ మొబైల్స్ లో పని చేస్తున్న రమేష్ అనే వ్యక్తి తనను వేదింపులకు గురి చేస్తున్నాడని గన్నవరానికి చెందిన ఓ మహిళ వాపోయారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ... గన్నవరంలోని ప్రముఖ మొబైల్స్ షాప్లో ఆగస్టు 2023 సంవత్సరంలో వాయిదా పద్ధతుల ద్వారా మొబైల్ కొనుగోలు చేసి, ఆ ఫోన్ కి సంబంధించి టీవీఎస్ ఫైనాన్స్ ఏజెంట్ రమేష్ అనే వ్యక్తి ఫైనాన్స్ చేసినట్లు తెలిపారు. ఫైనాన్సు చేసిన తరువాత కంపెనీ నామ్స్ ప్రకారం మొబైల్ నెంబర్ ఇవ్వాలని రమేష్ అన్నట్లు పేర్కొన్నారు. ఈ పరిచయంలో నా తండ్రికి ఆరోగ్య పరిస్థితి బాగోలేదు, ఆర్థిక పరిస్థితి బాగోలేదు అని మాటలు కలిపి తరచుగా ఫోన్ చేసి విసిగిస్తున్నట్లు తెలిపారు. తనకు కాల్ చేసి అసభ్యకరంగా మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. నీ భర్తను వదిలేసి నాతో వచ్చేయమని అంటున్నారని ఆమె పేర్కొంది. లేకపోతే నిన్ను చంపుతా నువ్వు గన్నవరం ఎలా తిరుగుతావో చూస్తా అని ఒకసారి, నువ్వు ఒప్పుకోకపోతే నీ పేరు రాసి ఆత్మహత్య చేసుకుంటానని మరోసారి బెదిరింపులకు గురి చేసినట్లు బాధితురాలు వాపోయారు. న్యాయం చేయాలని పోలీసులను కోరారు. పోలీసులు విచారిస్తున్నారు.



ఫైనాన్స్ ఏజెంట్ రమేష్

పేకాట శిబిరంపై దాడి : పలువురి అరెస్టు

ప్రజాశక్తి-పమిడిముక్కల : పేకాట, జూదం, గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నామని పమిడిముక్కల సీఐ కిషోర్ బాబు తెలిపారు. సోమవారం పమిడిముక్కల పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడుతూ గురజాడలో పేకాట శిబిరంపై దాడి చేసి 60 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్టు చేశామన్నారు. అలాగే లంకపల్లి శివారులో గంజాయి అమ్ముతున్న ఆరుగురిని అరెస్ట్ చేసామని ఆయన అన్నారు. మండలంలో కోడిపందాలు, పేకాట శిబిరాలపై, గంజాయిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటి నివారణకు కృసి చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైన ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్మకాలపై సమాచారమిస్తే పారితోషికం : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా సమాజానికి హాని కలిగించే గంజాయి వాడకం, లేదా అమ్మకాలు కొనుగోలు జరిపినట్లు తెలుస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోడూరు ఎస్సై పి.శిరీష తెలిపారు. అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి రూ.5000 నగదును పారితోషికంగా అందిస్తామని అన్నారు.

అనర్హుల పెన్షన్ తొలగించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో కొంతమంది లబ్ధిదారులు దొంగ పెన్షన్ పొందుతున్నారని మండల టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఈవోపీఆర్టి దిలీప్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. 2019-2024 మధ్యలో దొంగ సదరన్ సర్టిఫికెట్లు పొంది తద్వారా దొంగ పెన్షన్లు పొందుతున్నారని, ఒకే రేషన్ కార్డు మీద రెండు పెన్షన్లు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల శివయ్య, వల్లభనేని రంగబాబు, సురపనేని పరంధామయ్య, నవాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పలువురు ప్రముఖుల పరామర్శ


క్షతగాత్రుడితో మాట్లాడుతున్న మంత్రి సురేష్

బాధితులను పరామర్శించిన రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విజయవాడ, హెల్త్ యూనివర్సిటీ : ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటన బాధితులను రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ వైద్య బీమా సేవల శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. సోమవారం విజయవాడలోని మణిపాల్ (8 మంది), ఆంధ్రా ఆస్పత్రుల్లో (8 మంది) చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటన చాలా దురదష్టకరమన్నారు. మొత్తం 16 మంది గాయపడ్డారని, వీరిలో మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మరణించారని తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం..

మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు వెల్లడించారు. బాధితుల కుటుంబసభ్యులకు ప్రమాద సమాచారం పంపించామన్నారు. క్షతగాత్రుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులను ఏర్పాటు చేశామన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి పథకాలను కార్మికులకు సదరు సిమెంట్ ఫ్యాక్టరీ వర్తింపజేస్తున్నదీ లేనిదీ విచారించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. మృతుడు ఆవుల వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. గాయపడినవారిలో స్వామి, అర్జునరావు, గోపీనాయక్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి సైదా అనే వ్యక్తికి గొంతు వద్ద బలమైన గాయమైందని, మరో క్షతగాత్రుడు శివనారాయణ కంటిచూపు 95 శాతం దెబ్బతిందని వెల్లడించారు. బాధితులందరికీ నష్టపరిహారంపై సిఎం చంద్రబాబు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఫ్యాక్టరీ పేలుడు ఘటన బాధితులను పరామర్శించి మాట్లాడుతూ.. ప్రభుత్వం వారిని అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ కమిషనర్ ఎం.శేషగిరిబాబు, విజయవాడ ఆర్డీవో బి.హెచ్. భవానీ శంకర్, డిఎంహెచ్ఒ ఎం.సుహాసిని, పాల్గొన్నారు.

బాధితులను ఎంపి చిన్ని పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదానికి గురైన వారికి ఖర్చుకు వెనకాడకుండా వైద్యమందించాలని, వైద్యులకు విజయవాడ ఎంపి కేశినేని చిన్ని సూచించారు. సోమవారం ఈ మేరకు బాధితులను పరామర్శించారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో గాయపడి గొల్లపూడి ఆంధ్రహాస్పటల్, తాడేపల్లి మణిపాల్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న 15 మందిని ఆయన టిడిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా ఆంధ్రా హాస్పటల్ ఐసియూలో చికిత్స పొందుతున్న జి.గోపి నాయక్ (34), బి.శివనారాయణ (45), సైదా (33), రవికుమార్ (20), బాలాజీ (28), అరవింద యాదవ్ (27), గుడ్డు కుమార్ (20), శుభం సోమి(25)లను పరామర్శించారు. ఐసియులో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి, వారికి జరుగుతున్న వైద్య చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీరిలో జి.గోపి నాయక్, బి.శివనారాయణకు తీవ్రంగా గాయాలు కావటంతో 48 గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టారు. బాధిత కుటుంబ సభ్యులను ఎంపి కేశినేని శివనాథ్ కలిసి వారికి ధైర్యం చెప్పారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయం ఎవరు చెప్పటం లేదని ఎంపి కేశినేని శివనాథ్‌కి బాధిత కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేయగా, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వివరాలు చెప్పాలని వైద్యాధికారులకు చెప్పారు. అనంతరం తాడేపల్లి మణిపాల్ హాస్పటల్ ఐసియులో చికిత్స పొందుతున్న బి.స్వామి (28), పి.అరుణరావు (39), వేముల సైదులు (40), డి.వెంకటేశ్వరరావు (32), దినేష్ కుమార్ (29), నాగేంద్ర (27), బి.సింగ్ (26) లను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆవాల వెంకటేశ్ మృతి చెందటం దురదష్టమన్నారు. క్షతగాత్రుల కుటుంబ పరిస్థితిని సిఎంకు తెలియజేస్తామన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు కంపెనీ ఇచ్చిందని, తీవ్రంగా గాయపడినవారికి రూ.25 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు కంపెనీ యాజమాన్యం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంఘటన పై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఎంపి చెప్పారు.


అవుల వెంకటేష్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న అజయ్,తదితరులు


బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటాం... జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

జగ్గయ్యపేట : బాధిత కుటుంబాలకు భవిష్యత్‌లోను అండగా ఉండేలా చూడడంతో పాటు ఉపాధి అవసరాలు గ్రామ అభివృద్ధి దృష్టిలో పెట్టుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. బూదవాడలో అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, అధికారులతో కలిసి కర్మాగారంలో క్షతగాత్రుల కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. సంఘటనలో మృతి చెందిన ఆవుల వెంకటేష్ కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల చెక్కును, కంపెనీ యాజమాన్య అంగీకార పత్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి. సజన,స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అందజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ బూదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన సంఘటన పై పూర్తి విచారణ చేస్తామని, పరిశ్రమ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కంపెనీ వారితో మాట్లాడి మెరుగైన నష్టపరిహారం అందించేంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిహారంతో పాటు కుటుంబంలో అర్హత ఉన్న భార్య, ఎదిగిన పిల్లలు ఉన్న వారికి కంపెనీలోనే అర్హత మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. చదువుకునే పిల్లలు ఉంటే వారు కోరుకున్న గురుకుల పాఠశాలలోనే చదువు అందించేలా చూస్తామన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి 5 లక్షలు ప్రభుత్వం నుండి అందిస్తామన్నారు. కంపెనీ యాజమాన్యం, గ్రామస్తులు, స్థానిక శాసనసభ్యునితో కమిటీ వేసి గ్రామంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణమే గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నెఫ్రాలజిస్ట్, యూరాలజీ, కార్డియాలజీ, డెర్మటాలజిస్ట్, వంటి స్పెషలిస్టు వైద్యులతో గ్రామంలో ప్రతీ ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎంఎల్ఏ తాతయ్య మాట్లాడుతూ ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్రలు ఘటనపై ఎప్పటికప్పుడు వివరాలడిగి, మెరుగైన వైద్యం అందించేలా చూడడంతో పాటు, బాధితులకు చట్ట ప్రకారం అందే నష్టపరిహారం కాకుండా కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి అందించాలని ఆదేశించారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్రరావు, తహశీల్దార్ జి.వి. శేషగిరి, స్థానిక నాయకులు ఉన్నారు.

పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు పాటించాలి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ : పరిశ్రమల్లో కార్మికుల భద్రత, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ తదితరాలకు సంబంధించి నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని.. ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.సజన స్పష్టం చేశారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదం నేపథ్యంలో సోమవారం కలెక్టర్ సజన... కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి పరిశ్రమలు, కర్మాగారాలు, కాలుష్య నియంత్రణ, విపత్తుల నిర్వహణ, కార్మిక తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనిప్రదేశాలను అత్యంత సురక్షితంగా ఉండేలా చూడాలని.. చిన్నపాటి నిర్లక్ష్యం పెను విపత్తుకు దారితీయొచ్చనే విషయాన్ని గుర్తించి పరిశ్రమలు చట్టపర మార్గదర్శకాలను పాటించేలా పర్యవేక్షణ ఉండాలన్నారు. హానికర రసాయనాల నిల్వ, వినియోగం తదితర కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమలతో పాటు ప్రమాదాలకు ఆస్కారమున్న పరిశ్రమలకు తక్షణం నోటీసులు జారీచేయాలని సూచించారు. నాలుగు రోజుల్లో అంతర్గత తనిఖీలు చేయించుకొని నిర్వహణ, భద్రత పరంగా ధ్రువీకరణ పత్రాలు అందించేలా ఆదేశాలివ్వాలన్నారు. అనంతరం జిల్లాస్థాయి ప్రత్యేక కమిటీ దశల వారీగా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జీఎం డీఐసీ ఎ.సుధాకర్, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ రెడ్డి, ఉప కార్మిక కమిషనర్ సీహెచ్ ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి సిఐటియు డిమాండ్

అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఒకరు మృతి చెంది 15 మంది కార్మికులు తీవ్రంగా గాయపడటానికి కారణమైన అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బూదవాడ గ్రామ సమీపంలో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీని సిఐటియు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజనాను వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధిత పిల్లలకు సైతం ఉద్యోగాలు కల్పించాలన్నారు. రెండు నెలల నుండి పైప్‌లైన్ మరమ్మతులకు గురవుతుందని యాజమాన్యానికి చెప్పినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఫ్యాక్టరీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఇటువంటి ప్రమాదం జరిగిందని అన్నారు. గ్రామంలో సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదానికి వెంటనే విచారణ కమిటీని వేసి తప్పు జరిగితే చట్ట ప్రకారం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ, రైతు సంగం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా, సిఐటియు నాయ కులు ఎస్.రామనాథం, రావేళ్ళ శేషు, వివి రాంప్రసాద్, యువజన సంఘం నాయకులు దంతాల నరేంద్ర పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : అజయ్‌కుమార్

బూదవాడ గ్రామ సమీపంలో గల అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ కర్మాగారంలో ఒకరు మృతి చెంది 15 మంది గాయాలపాలయ్యారని కాబట్టి తక్షణమే ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన ఆవుల వెంకటేష్ మృతదేహం సోమవారం స్వగ్రామానికి తీసుకురావడంతో మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక శాఖ ఫ్యాక్టరీల డిపార్ట్‌మెంట్ ఫ్యాక్టరీలను తనిఖీ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు హాస్పిటల్‌లో ఉన్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఇంతవరకు ఎంతమంది కార్మికులు చనిపోయారు అనే విషయాన్ని స్పష్టంగా తెలపాలని ఇంకా మృతులపై సందేహాలు ఉన్నాయని దీనిపై పూర్తిగా దర్యాప్తు జరిపి నివేదిక తెలియజేయాలన్నారు. బాధితులకు న్యాయం చేయాలని ప్రమాదాలకు కారణమైన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆందోళన చేస్తున్న గ్రామ ప్రజలపై పోలీసులు విచక్షణారహితంగా లాటిఛార్జ్ చేయటం పట్ల సిఐటి నాయకులు ఖండించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ యాజమాన్యంపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కార్మికులు పైపులైనుకు మరమ్మతులు చేయాలని గత రెండు నెలల నుంచి యాజమాన్యాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని దాంతోనే ఈ ప్రమాదం వాటిలిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, రావెళ్ల శేషు, సోమేశ్వరరావు, గోపి నాయక్, గోపి, రవి శేఖర్ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలపై ఆరా తీస్తున్న ఎంపి చిన్ని

రూ. కోటి నష్ట పరిహారం ఇవ్వాలి : సిపిఐ

భవానీపురం : బూదవాడ గ్రామంలోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో ఆదివారం ప్రమాద ఘటనలో మతి చెందిన ఆవుల వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం కలిసి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో గాయపడి గొల్లపూడి ఆంధ్ర హస్పటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శంకర్ నేతృత్వంలో సిపిఐ బృందం సోమవారం పరామర్శించింది. 80 శాతం ఒళ్ళు కాలిపోయి మృత్యువుతో పోరాడుతున్న బొంతా శివన్నారాయణ పరిస్థితిని చూసి చలించిపోయారు. అక్కడ వైద్యులను సంప్రదించి బాధితుల పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్మాగారాలు స్థానికులకు ఉపాధి కేంద్రాలుగా ఉండాల్సింది పోయి, ప్రజలకు భారంగా మారుతున్నాయన్నారు. బాధిత కుటుంబాలకు సిపిఐ అండగా ఉంటుందని వారికి పూర్తి న్యాయం జరిగే వరకు బాధితుల పక్షాన సిపిఐ పోరాడుతుందని దోనేపూడి శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, ఎఐటియుసి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

లాఠీ చార్జీ చేసిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలి

విజయవాడ : అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో ఒక కార్మికుడ మృతి చెంది, మరో 15 మంది తీవ్రంగా గాయపడి, వారిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ... దీనికి కారణమైన ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాల్సిన పోలీసులు వారిని వదిలేసి, న్యాయం చేయాలని కోరిన కార్మికులు, వారి కుటుంబాలకు చెందిన జనంపై విశక్షణారహితంగా లాఠీఛార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్య తీసుకోవాల్సిన అధికారులు, పోలీసులు వారిని వదిలేసి, కార్మికులపై ప్రతాపం చూపించడం, పోలీసుల కర్కశత్వానికి నిదర్శనమని, ఇటువంటి పోలీసు అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఫ్యాక్టరీ వద్ద తమ కుటుంబాలకు న్యాయం చేయాలని గుమిగూడినడిన గ్రామస్తులు, బంధువులు, తోటి కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి చేయడంతో ఇద్దరు కార్మికులకు చేతులు విరిగాయని, మరో 18 మందికి తీవ్రమైన గాయాలు అయ్యి రక్తం ఓడుతున్నప్పటికీ ఇప్పటి వరకు హాస్పటల్‌కి తీసుకెళ్లలేదని అన్నారు. యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాల్సిన పోలీసులు కార్మికుల మీద పాశవికంగా లాఠీచార్జి చేయటం అత్యంత దారుణమన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలి - ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట : బూదవాడలోని అల్ట్రాటెక్ కర్మాగారంలో ఆదివారం జరిగిన ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు సోమవారం వెళ్లిన ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభానును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మీడియాతో మాట్లాడుతూ బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడం దారుణం అన్నారు. బూదవాడ గ్రామం అల్ట్రాటెక్ కర్మగారంలో బాయిలర్ పేలి పలువురు కార్మికులకు ప్రమాదం జరగడం దురదృష్టకరమని అన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

పెద్దఆవుటపల్లి పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గన్నవరం : వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ వైద్యాధికారికి సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పెద్ద అవుటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని మందులు, ఓపి రిజిస్టర్, ప్రయోగశాల పరిశీలించి కేంద్రంలో చేస్తున్న 63 రకాల పరీక్షలు, పాము కాటు, కుక్క కాటులకు అవసరమైన మందులు ఉన్నాయా లేదా వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధి కేసులు వివరాలు అడిగి వ్యాధిగ్రస్తులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సరిగా మందులు ఇస్తున్నారు లేదా తదితర వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి చెందారు. అలాగే సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ కేసులు, మలేరియా కేసుల వివరాలు, కుష్టు వ్యాధి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని అడగగా ఒకటి లేదా రెండు ప్రసవాలు జరుగుతున్నట్లు డాక్టర్ సుజిత కలెక్టర్కు వివరించారు. ఈ తనిఖీలో డాక్టర్ సుజిత, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.



పిహెచ్‌సిలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ



మోటారు బిగిస్తున్న దృశ్యం

పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి తెలిపారు. ఇటీవల అవనిగడ్డ శాసనసభ్యులు బుద్ధప్రసాద్ స్థానిక నారాయణరావు నగర్ కాలనీలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించగా ప్రిన్సిపాల్ అరుణ కుమారి తాగునీటి సమస్యను వివరించారు. దీంతో వెంటనే స్పందించిన శాసనసభ్యులు బుద్ధప్రసాద్ గ్రామ పంచాయతీ ద్వారా నూతన బోరు ఏర్పాటు చేసి విద్యార్థినిలకు సత్వరమే తాగునీటిని అందించాలని గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారికి సూచించారు. ఆయన సూచనల మేరకు సర్పంచ్ కృష్ణకుమారి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులకు అవసరమైన నూతన తాగునీటి బోరును ఏర్పాటు చేసి తాగునీటి వనరును పునరుద్ధరించారు. సోమవారం ఈ మేరకు పనులు పూర్తి కాగా సర్పంచ్ కృష్ణకుమారి, ఈఓ మాధవేంద్రరావు, ప్రిన్సిపాల్ అరుణకుమారి పరిశీలించారు.

పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతికి కృషి : చలసాని



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పాల ఉత్పత్తిదారుల సంఘముల అభ్యున్నతికి కృషి చేస్తానని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం పరిధిలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాలలో నూతనముగా ఎన్నికైన 12 సంఘాల అధ్యక్షులతో గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనే యులు మాట్లాడుతూ నూతన సంఘ అధ్యక్షులకు పాల సంఘాల అభివృద్ధికై తీసుకోవలసిన చర్యలు గురించి పలు సూచనలు చేశారు. అలాగే పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ప్రతి నాలుగు మాసములకు 10 శాతం చొప్పున ధర వ్యత్యాసం(బోనస్) పంపిణీ చేస్తున్నట్లు, క్షీర బంధు పథకం, కళ్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు ఆర్జా వెంకట నగేష్, వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు , గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ , సంఘముల నూతన అధ్యక్షులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : మెకానిక్ కడగల నాగరాజుకి యాక్సిడెంట్లో పాదం ఎముక విరిగిన కారణంగా ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో కడగల నాగరాజు కుటుంబానికి సోమవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ అమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దూస్, యూనియన్ నాయకులు రషీద్ బేగ్, రెడ్డి నాగరాజు, మొహిద్దీన్ భాష, అబ్దుల్ ఖలీల్, కూనపు రెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



10న డిమాండ్స్ డే జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈ నెల 10వ తేదీన జరిగే డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో సోమవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షకులు పోరాటాల ఫలితంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి బలం కోల్పోయిందన్నారు. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ జరిపే డిమాండ్స్ డే జయప్రదం చేసేందుకు కార్మికు లు తరలి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ నుండి ప్రధాన కూడలి వరకు మధ్యాహ్నం మూడు గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రజాశక్తి - గుడివాడ : ప్రైవేట్ ఆర్టీసీ బస్ డ్రైవర్ల సమావేశం సిఐటియు కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, అలాగే ఈనెల 10వ తేదీన జరగబోవు డిమాండ్స్ డే గురించి చర్చించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రజల ఆస్తుల లీజు విధానాన్ని రద్దు చేయాలని, అన్ని ప్రైవేటీకరణ రూపాల నిలుపుదల చేయాలని, స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం పెన్షన్తో కూడిన సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, కార్మికులందరికీ కనీస వేతనం నెలకు రూ.26000 అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, పలువురు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-చల్లపల్లి : పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణ బాబు తెలిపారు. సోమవారం చల్లపల్లి పశు వైద్యశాలలో రాష్ట్ర ప్రభుత్వం జులై 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ చేపట్టిన పశు గ్రాస వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు ప్రభుత్వం పశు పోషకులకు 75 శాతం రాయితీపై పశు గ్రాస విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. పశు గ్రాస పంటల్లో రకాలు, వాటి ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో పశు సంవర్థక శాఖ చల్లపల్లి సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, మోపిదేవి పశు వైద్యాధికారి డాక్టర్ నందకిషోర్, పురిటిగడ్డ పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్, వక్కలగడ్డ పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్, పశు పోషకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అప్రమత్తతతోనే అతిసార నివారణ : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పెదపారుపూడి : అతిసార విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉన్నప్పుడే అరికట్టడం సాధ్యమవుతుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామం పులవర్తిగూడెంలో స్టాప్ డయేరియా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని సమస్యలపై పోరాటానికి చిత్తశుద్ధితో ఉన్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కూడా డయేరియా నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామ గ్రామాన తాగునీరు పారిశుధ్య నిర్వహణ పనుల్ని ఆకస్మిక తనిఖీలు చేసి ప్రజల స్పందన తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి(చంటి) న్యాయవాది గొర్రెపర్తిరవికుమార్, దూ ళ్ళజెమిబాబు, ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు

శ్రీహరిరావు జీవితం స్ఫూర్తిదాయకం

- వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేసిన మోదుమూడి శ్రీహరిరావు జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మోదుమూడి శ్రీహరిరాష్ట్ర 25వ వర్ధంతి సభ సోమవారం మచిలీపట్నం భాస్కరపురంలోని మోదుమూడి రామారావు ఇంటి వద్ద నిర్వహించారు. సిపిఐ నాయకులు రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ నమ్మిన ఆశయం కోసం చివరి వరకు పనిచేసిన శ్రీహరిరావు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ సమైక్యాంధ్ర ఉద్యమంలోనూ, చల్లపల్లి జమీందారీ వ్యతిరేక పోరాటంలోనూ చండ్ర రాజేశ్వరరావుతో కలిసి శ్రీహరిరావు పాల్గొన్నారని గుర్తు చేశారు. తొలుత శ్రీహరిరావు చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దేవభక్తుని నిర్మల, సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు సంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, నార్ల వెంకటేశ్వరరావు, లింగం ఫిలిప్, డాక్టర్ కుప్పం వెంకటరామశాస్త్రి పాల్గొని ప్రసంగించారు.

విమానాశ్రయంలో జగన్

ప్రజాశక్తి-గన్నవరం : కడప జిల్లా పులివెందులలో మూడు రోజుల పర్యటన ముగించుకొని గన్నవరం విమానాశ్రయానికి సతీసమేతంగా మాజీ సీఎం జగన్ సోమవారం వచ్చారు. ఇడుపులపాయ లో వైఎస్ఆర్ ఘాట్ వద్ద రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలో పాల్గొన్న అనంతరం ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు. అనంతరం గన్నవరం విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన తాడేపల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు.

జై జగన్ అంటూ నినాదాలు

హైదరాబాద్ నుండి గన్నవరం విమానాశ్రయానికి సోమవారం ఉండి ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు వచ్చారు. ఎయిర్ పోర్ట్లో రఘురాం కృష్ణం రాజును చూసి వైసీపీ కార్యకర్తలు జై జగన్, జై జై జగన్ అని నినాదాలు చేశారు. ఆయన నవ్వుకున్నారు. అనంతరం గన్నవరం విమానాశ్రయం నుండి భీమవరం బయలుదేరి వెళ్లారు.

పబ్లిక్ హెల్త్ లేబరేటరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మొవ్వ : ప్రజలకు నాణ్యమైన సేవలు, సత్వర వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా అన్నారు. మొవ్వ మండలం మొవ్వ గ్రామంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పామర్రులోని పదుల సంఖ్యలో ఉన్న పీహెచ్సీ, సీహెచ్సీలకు వచ్చే పేదలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో ఈ లేబరేటరీ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక యన్.టి.ఆర్ పశు వైద్య కళాశాలలో 14వ వార్షికోత్సవం 12న జరుగనున్న సందర్భంగా సోమవారం క్రీడా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల లో కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా దినోత్సవ వేడుకలను కళాశాల అసోసియేట్ డీన్ పి.వి. యస్ కిషోర్ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులే కాకుండా కళాశాల భోధన, బోధనేతర సిబ్బంది హాజరయ్యారు. ఈ ఆటల పోటీలను కళాశాల ప్రొఫెసర్ డా. బి. సుబ్రహ్మణ్యేశ్వరి , ప్రొఫెసర్ డా.. సి.హెచ్. వెంకట శేషయ్య , వ్యాయామ విభాగపు ప్రొఫెసర్ క్రిష్ణ దీపిక పోటీలను పర్యవేక్షించారు. డీన్ కిషోర్ మాట్లాడుతూ.. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.



క్రీడా జ్యోతి వెలిగిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



ప్రజాశక్తి - మైలవరం : రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో సోమవారం సాయంత్రం జరిగింది. వివరాలు ప్రకారం జి.కొం డూరు మండలం చెరువు మాధవరం గ్రామానికి చెందిన గుగులోతు చంటి నాయక్ (29) మైలవరం నుండి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకొని జాతీయ రహదారిపైకి రాగా విజయవాడ వైపు నుండి మైలవరం వస్తున్న మినీ వ్యాన్ బైకును ఢీకొంది. ఈ ఘటనలో గుగులోతు నాయకు తీవ్ర గాయాలుగా 108 వాహనంలో మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం సీరియస్‌గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మెడికల్ అండ్ జనరల్ షాపుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ సోమవారం తనిఖీలు నిర్వహిం చారు. పట్టణంలో గల ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న లీలా కృష్ణా మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్, నెహ్రూ చౌక్ దగ్గర ఉన్న వాసవి మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ షాపులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపు యజమానులు కొనుగోలు బిల్స్, అమ్మకం బిల్లులు చూపలేకపోయారు. దీంతో ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సురేష్ అన్నారు. ఇప్పుడు డయోరియా, జ్వరాలు, విరేచనాలకు సంబంధించిన కేసులు జగ్గయ్యపేటలో అధికంగా వస్తుండటంతో వాటికి సంబంధించిన మందులు పెట్టుకోవాలని మెడికల్ షాపుల నిర్వాహకులకు ఆయన సూచించారు. అనుమతులు లేని మందులు విక్రయించొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాడు-నేడు పనులు పూర్తిచేయాలి

ప్రజాశక్తి - వీరులపాడు : విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులు పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయాలని, టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్, షూస్ విడుదల చేయాలని, స్కూల్ ప్రారంభించి నెల రోజులవుతున్నా ఇప్పటికీ అందలేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి టెక్స్ట్‌బుక్స్ యూనిఫామ్ అందజేయాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, బకాయిలు వెంటనే విడుదల చేయాలి. జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు విద్యా దీవెన వసతి దీవెన అమలు చేయాలని కోరారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 35ను రద్దుచేసి ఖాళీగా వున్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. అల్లూరు జడ్‌పిహెచ్ స్కూల్లో ఇంటర్మీడియట్ బాలికలకు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ జాహిదా, ప్రేమ్ కుమార్, రాము, జాని సైదా తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

తాగునీరు విడుదల



ప్రజాశక్తి - నందిగామ : గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నిర్వహణతో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు మూలన పడ్డాయని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు రైతులకు సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమంపై కూడా చిత్తశుద్ధి లేదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం నందిగామ మండలంలోని ఐతవరం గ్రామంలో ఏపీ ఎస్ఐడిసి ఐతవరం ఎత్తిపోతల పథకం ద్వారా తాగునీటి విడుదల కార్యక్రమంలో మోటార్లను ఆన్ చేసి నీటి విడుదలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐతవరం పంపింగ్ స్కీం మరమ్మతులు నిర్వహణకు నిధులు విడుదల చేస్తామని, దీనితోపాటు కొత్త స్కీముల ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రైతులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం పొన్నవరం వద్ద శనగపాడు సప్లై ఛానల్ ద్వారా సోమవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'గత ప్రభుత్వం హయాంలో రైతులను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు నీటిని విడుదల చేయడం ద్వారా సుమారు 1250 సాగులోకి వస్తుందన్నారు. వెంగనాయకుని పాలెం, శనగపాడు, అనాసాగరం పరిధిలోని ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి బిజెపి జనసేన నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మురుగు తొలగిస్తున్న దృశ్యం

మురుగు తొలగింపు

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామంలో పలు మురుగు కాల్వల పనులు పూర్తి చేస్తున్నట్లు గాదెవారిగూడెం గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు తొలగింపు పనులు చేపట్టారు. నాలుగేళ్లగా గ్రామపంచాయతీలో నిధులు లేక ఎక్కడ మురికి అక్కడ పేరుకుపోయిందని తెలిపారు. సర్పం చ్‌గా గెలుపొంది గ్రామంలో మురికి కాలవను సైతం బాగు చేయలేని స్థితి ఏర్పడిం దన్నారు. ప్రస్తుతం మురుగు కాల్వల పునరుద్ధరణ పనులకు వెసులుబాటు కలుగుతుందని చెప్పారు.

విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని వినతి



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కమల, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా వివిధ మండలాలలో తొలగించిన వి.ఓ.ఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వెలుగు ఉద్యోగుల సంఘం ఎన్‌టిఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.కమల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ఉమాదేవి, అధ్యక్షురాలు చాంద్ బేగం డిమాండ్ చేశారు. తొలగించిన విఒఎలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి శ్రీనివాసరావుకు విఒఏల సంఘం జిల్లా నాయకత్వం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలగించిన విఒఏలను తక్షణమే విధుల్లోకి తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. విఒఏలు గ్రామాలలో ఉంటూ పొదుపు సంఘాలను సమర్థవంతంగా నడపడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. 15 సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వాలు మధ్య వారధులుగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో,ప్రభుత్వ కార్యక్రమాలు జయప్రదం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పలుచోట్ల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

ప్రజాశక్తి - మైలవరం : మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మైలవరంలో సోమవారం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనిమీ రెడ్డి కాంప్లెక్స్ వద్ద, మూడు విగ్రహాల వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సర్నాల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ బి కాలనీ వైయస్సార్ విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమాల్లో వైఎస్ఆర్ బొమ్మకు పూల మాలలు వేసి వైఎస్ఆర్ కి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపాలిటీ ఐదో డివిజన్ కౌన్సిలర్, తదితరులున్నారు. **గంపలగూడెం :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని గ్రామ గ్రామాన జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గాంధీ సెంటర్, నెమలి, కొనిజర్ల, ఊటుకూరు, పెనుగొలను, గోసవీడు, అమ్మిరెడ్డిగూడెం, కనుమూరు, వినగడప, అనుములంక, తదితర అన్ని గ్రామాల్లో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల నెహ్రూ సెంటర్లో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు అధ్వర్యంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం 1వ వార్డు, అంబేద్కర్ కాలనీలో, అరుంధతి కాలనీలో ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి ఫ్లెక్సీ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. **వీరులపాడు :** గ్రామ సచివాలయం దగ్గర రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీపీ షేక్ నాగుల్ మీర చిత్తూరు గ్రామ ఉపసర్పంచి పసుపులేటి సాయిబాబు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పూల రాంబాబు ఆకుల అంజయ్య కోటి సర్పంచ్ రామ వత్తు రాము తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు పట్టణంలో నిర్వహించారు. ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను గృహం నుండి బైకుర్యాలీగా బయలుదేరి పట్టణంలోని విలియంపేట, చిన్న సెంటర్, కోదాడ రోడ్డు, బస్టాండు, విజయవాడ రోడ్డులలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు స్థానిక పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. **నందిగామ :** గాంధీ సెంటర్‌లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఎమ్మెల్సీ డాక్టరు మొండితోక అరుణ్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు నివాళులర్పించారు.కేక్ కట్ చేసి అన్నదానం ప్రారంభించారు. **విస్సన్నపేట :** విసన్నపేట మండల కేంద్రం ఏ కొండూరు రోడ్‌లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి ఉత్సవ వేడుక కార్యక్రమాన్ని ఆయన విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. నరసాపురంలో వైస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. **తిరువూరు :** తిరువూరులోని రాజీవ్ భవన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు ఉప్పలపాటి లక్ష్మీదాస్, ఇజ్జాడ జగన్నాథం, వైసిపి నాయకులు నల్లగట్ల సుధారాణి, కాలసాని విజయలక్ష్మి, శీలం నాగ నర్సిరెడ్డి, కలకొండ రవికుమార్, నగర పంచాయతీ చైర్పర్సన్ జి.కస్తూరిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన వివిధ దేశాలకు చెందిన నాణేల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. దాదాపు 125 దేశాలకు చెందిన కాయిన్స్‌ను ప్రదర్శనలో ఉంచారు. పదో తరగతి విద్యార్థులకు ఏ లెటర్ టు గాడ్ అనే ఇంగ్లీష్ పాఠాన్ని బోధించడానికి బోధనోపకరణంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాం ప్రదీప్ కరెన్సీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి తదితరులు పర్యవేక్షించారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి విస్సన్నపేట : నరసాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎస్ఐ జి.రామకృష్ణకు అందిన సమాచారం మేరకు దాడిచేయగా అక్కడ 9 మందిని అరెస్టు చేసి, 3 ద్విచక్ర వాహనాలను, రూ.4,610 ల నగదును స్వాధీనం చేసుకున్నారు.

దత్తత దేవాలయాల భూముల పరిశీలన

ప్రజాశక్తి- వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానానికి దత్తత దేవాలయాలైన గూడవల్లిలోని శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం భూములను సోమవారం ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఈ భూముల ద్వారా మరింత ఆదాయం వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ కె.వి.ఎస్. కోటేశ్వరరావు, ఎఇఒ జె.శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సారె సమర్పణ

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆషాఢ మాసం సందర్భంగా దేవస్థానంలో అమ్మవారికి కనకదుర్గ లలితా పారాయణ బృందం -400 మంది, వివిధ ప్రాంతాలకు చెందిన బృందాల వారు కలిపి మొత్తం 723 మందికి పైగా బృంద సభ్యులతో సోమవారం శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించేందుకు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మహామండపం ఆరో అంతస్తులో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహింపజేసి, అందరికీ ఆశీర్వాదం అందజేశారు.

ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి- వన్‌టౌన్ : విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఆర్ఎస్‌వై కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మాజేటి సతీష్‌కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలలో ఆధునీకరించిన స్టూడెంట్ మీడియా సెంటర్‌ను సతీష్‌కుమార్, మాజేటి లక్ష్మీలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. వాటికి అనుగుణంగా తమ కళాశాలల కమిటీలు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. తద్వారా విద్యార్థులకు మరింత విజ్ఞానాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పివిఎల్ రమేష్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి



గుడ్లవల్లేరు మండలం అంగలూరులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహిం చారు. గ్రామ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు దుగ్గిరాల శేషుబాబు ,సర్పంచ్.. మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపిరినేని సురేష్ మరియు వైఎస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. అలాగే వడ్లమన్నాడు గ్రామంలో కూడా వైఎస్సార్ జయంతి నిర్వహించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేశారని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వీరంకి లాకులు, కపిలేశ్వరపురం లో ఆయన విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. జడ్పిటిసి వేణు వెంకటరమణ కుమారి, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, వైయస్సార్ పార్టీ నాయకులు సొంటి వెంకటేశ్వరావు, మన్నె కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- గన్నవరం :** గన్నవరంలోని హరిజనవాడలో రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్లో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మేరక గౌడ పాలెం, వడ్డెర కాలనీ లో గల రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్) :** బాపులపాడు గ్రామంలోని బాపులపాడు మండల వైసీపీ అధ్యక్షుడు నక్కా గాంధీ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కంటింగ్ చేసి జోహార్ వైయస్ అంటూ నినాదాలు చేశారు. ఎంపీపీ యరగొర్ల నగేష్, జడ్పిటీసీ కోమరవల్లి గంగా భవాని, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షుడు దయాల విజయ్ నాయుడు, కష్ణా జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కోమరవల్లి కిరణ్ మూర్తి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** కష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతీన్ పిసిసి డెలిగేట్లు కోక ఫణిభూషణ్, నల్లబోలు కుమారి, పేరిశెట్టి నాగరాజు సయ్యద్ నూరుద్దీన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్దకు వెళ్లి రోగులకు రొట్టెలు పండ్లు అందజేశారు. ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గో రూముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రామచంద్రపురం దక్షిణ చిరుగాలంక సర్పంచులు వాకా రమేష్ సనకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** పెదపారుపూడి గ్రామంలో చెరువు గట్టు వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు మాజీ ఎంఎల్ఎ అనిల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ గోగం సురేష్ ,వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, సర్పంచులు గోళ్ళ సోమేశ్వరరావు, పునుగులు శివరామకష్ణ ప్రసాద, అప్పికట్ల ఆశాజ్యోతి , తుమ్మల కోటేశ్వరరావు, పాల్గొన్నారు. వెంట్రప్రగడ ఈదుల మద్దాలి ఎలమర్రు తదితర గ్రామాల్లో కూడా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు **ప్రజాశక్తి-పెడన :** వైయస్సార్ సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము ఆధ్వర్యంలో పట్నంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్, బంటుమిల్లి రోడ్డు, ఆల్బమ్ ఆయిల్ బంక్ సెంటర్లలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, కౌన్సిలర్లు పిచ్చుక సతీష్ బాబు, కటకం ప్రసాద్, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, మొవ్వ. :** మొవ్వ మండలం మొవ్వ, కూచిపూడి గ్రామాలలో పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. మొవ్వ మండల అధ్యక్షులు రాజులపాటి రాఘవులు, మొవ్వ మండల జడ్పిటిసి రాజులపాటి పార్వతి, మొవ్వ మండల ఎంపీపీ కొండేటి ఇందిర తదితరులు పాల్గొన్నారు



అవనిగడ్డ మండలంలో...



మచిలీపట్నంలోని కాంగ్రెస్ కార్యాలయంలో...



నమోదు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గన్నవరం : ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేది యుటిఎఫ్ మాత్రమేనని ఆ సంఘం జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ అన్నారు. సోమవారం గన్నవరం మండలంలో గన్నవరం యుటిఎఫ్ శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారం భించారు. ఉపాధ్యాయుల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసరి నవభారతి, ప్రధాన కార్యదర్శి జి.రాజబాబు, అధ్యక్షుడు జి.వి.రవిబాబు, మండల నాయకులు టి.శ్రీనివాసరావు, జ్ఞానానందం,చావా రత్న కుమారి, బాలశౌరి,కె.నాగరాజు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

'మీకోసం' సమస్యలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్యల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ డిఆర్ఓ కే చంద్రశేఖర రావు కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు . మొత్తం 152 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ఈ సమావేశంలో జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, డ్వామా పిడి జీవీ సూర్యనారాయణ,డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన కొండపల్లి బొమ్మల కళాకారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి సంక్షేమ శాఖ, ఆర్థికంగా వెనుకబడిన, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత మరియు జౌళి శాఖ మాత్యులు ఎస్.సవిత సోమవారం కలిశారు. ఈ సందర్భంగా కొండపల్లి బొమ్మల కళాకారుల సమస్యలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే మైలవరం ఎమ్మెల్యే కష్ణప్రసాదు వారి సమస్యలను తమ దష్టికి తీసుకువచ్చారని వెల్లడించారు. కొండపల్లి బొమ్మల కళాకారుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కషి చేస్తామని వెల్లడించారు. అలాగే ఎమ్మెల్యే కష్ణప్రసాదు ఇప్పటికే చేసిన విజ్ఞప్తి మేరకు కొండపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో 8,9 తరగతులలో 40 సీట్ల చొప్పున పెంపునకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కష్ణ ప్రసాదు చొరవతో హాస్టల్లో సీట్ల పెంపుదల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : వైవిబి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు సోమవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం వ్యక్తిగతంగా ఎవరిపైనా కక్షసాధింపులకు పోదని రాష్ట్రాభివద్ధే చంద్రబాబు లక్ష్యంగా పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు కడలి గోపాలరావు, సర్పంచ్ల సంఘం గౌవర అధ్యక్షుడు పిల్లి సత్తి రాజు తదితరులు రాజేంద్రప్రసాద్ను కలసిన వారిలో ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం : వసతి గృహంలో విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజన సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వసతి గహ సంక్షేమ అధికారిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గన్నవరం మండలంలోని దావాజీగూడెంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న పామోలిన్ నూనె, చిక్కి తదితర పలు రకాల రిజిస్టర్లను, హాజరు పట్టిని కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత మెనూ ప్రకారం ఉదయం మధ్యాహ్నం రాత్రి వేళల్లో భోజనం సరిగా పెడుతున్నారా లేదా అని కలెక్టర్ విద్యార్థులను విచారించారు. అందుకు వారు సరిగా పెడుతున్నారని కలెక్టర్కు తెలిపారు. ఈ తనిఖీలో వసతి గహ సంక్షేమ అధికారి జేవియన్ లక్ష్మి పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో మనుషులు లేరా అంతా చచ్చి పోయారా అంటూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సజన ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఉదయం నందిగామ ఆర్ డి ఓ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ సజన ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ సిబ్బంది ఎవరూ లేకపోవటం పై కలెక్టర్ సజన ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం లో బాయిలర్ పేలిన ఘటనపై నందిగామ ఆర్డిఓ రవీంద్ర రావు, జగ్గయ్యపేట తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీవో అక్కడే ఉండి కూడా పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తుంటే ఏం చేస్తున్నారని మండి పడ్డారు. జగ్గయ్యపేట తాసిల్దార్ ఇసుక పాలసీపై ఉన్న సరదా క్షతగాత్రులపై లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ అమ్ముకుంటున్న తహసీల్దార్ లు పట్టించుకోవడం లేదన్నారు. నందిగామ రెవెన్యూ సిబ్బంది సకాలంలో విధులకు గైర్హాజరు కావటం పై కలెక్టర్ సీరియస్ అయ్యారు.

జిఎస్‌టి రద్దుకు కృషి : ఎంపి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎల్ఐసి ప్రీమియంపై వేసిన జీఎస్టీని రద్దు చేసేందుకు తన వంతు కషి చేస్తానని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు. గురునానక్ నగర్ లోని ఎన్టీఆర్ భవన్ లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విజయవాడ ఎంపీ ని కలిసి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎంపీని కలిసిన వారిలో యూనియన్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్.కళాధర్, వైస్ ప్రెసిడెంట్, షేక్.రహీముద్దీన్, విజయవాడ స్థానిక నాయకులు గుర్రం శ్రీనివాస్, వి.వి.ఎస్. సాయి ఉన్నారు.

ఆరోపణల్లో నిజం లేదు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : తమ ఆసుపత్రిలో జరి గిన కిడ్నీ మార్పిడి చికిత్సకు సంబంధించి వచ్చిన ఆరోపణలు ఏ మాత్రం నిజంకాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ సదరు కిడ్నీ మార్పిడి చికిత్సను నిర్వహించామని శరత్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ అధినేత, ప్రఖ్యాత కిడ్నీ మార్పిడి చికిత్సా నిపుణులు డాక్టర్ జి. శరత్ బాబు వెల్లడించారు. ఆసుపత్రిలో ఇటీవల నిర్వహించిన కిడ్నీ మార్పిడి చికిత్స గురించి ఇటీవల కొన్ని వార్తా కథనాలు వెలువడిన నేపథ్యంలో, వాస్తవాలను తెలియజేసేందుకు సోమవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. బంటుమిల్లి మండలం కంచడం గ్రామానికి చెందిన కేతినేని వెంకట స్వామికి గత నెలలో కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించామని, ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పూర్తిచేశామని తెలియజేశారు.



రఘునందన్‌కు పురస్కారం

ప్రజాశక్తి - తిరువూరు : అనేక కవితలు, కథలు, వ్యాసాలు 42 సంవత్సరాలు రచించడమే కాక ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి అనేక ఉపన్యాసాలు, కవితా గోష్టుల ద్వారా సుపరిచితుడైన తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్‌కు రావూరి భరద్వాజ స్మారక ప్రోత్సాహక పరిష్కారం లభించింది. అనేక సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహితీ సేవ చేయడమేకాక, ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను తెలుగు, హిందీ భాషల్లో రచించడం, భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా పైడిమర్రి ముఖచిత్రంతో పోస్టల్ కవరు విడుదల చేయించడం ద్వారా గుర్తింపు తెచ్చుకున్న రఘునందన్‌కు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆదివారం రాత్రి విజయవాడలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ సభా మందిరంలో కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ, రావూరి భరద్వాజ తనయుడు వెంకటకోటేశ్వరరావు చేతుల మీదుగా జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత రావూరి భరద్వాజ' స్మారక ప్రోత్సాహక పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు కోసూరి రాజశేఖర్, భవిరి రవి, గౌరవ అధ్యక్షుడు భవిరి శంకరనాథ్ పాల్గొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శిగా కూడా ఉన్న ఆయనకు రావూరి భరద్వాజ ప్రోత్సాహక పురస్కారం లభించడం పట్ల తిరువూరు ప్రాంత రచయితలు, కవులు సాహిత్యాభిమానులు రఘునందన్‌కు అభినందనలు తెలియజేశారు.

బాలికల వసతిగృహం మార్పు విరమించుకోవాలి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని బిసి బాలికల వసతి గృహాన్ని మైల వరంలో కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యార్థులను పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్న వారిని చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం విజయవాడలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో డిఆర్ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిషన్స్ జరుగుతున్న సమయంలో వసతిగృహాన్ని తెరవాలని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేశారని అందువల్లనే వసతిగృహాన్ని తెరిచారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నారని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : రాష్ట్రంలో నున్న ప్రజలకు ఉచిత ఇసుకను అందించాలనే లక్ష్యంతో ఉచిత ఇసుక పాలసీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టినట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు. నందిగామ మండల పరిధిలోని కీసర గ్రామ జాతీయ రహదారి పైనున్న రెండు లక్షల పైచిలికున్న ఇసుక స్టాక్ పాయింట్‌ను సోమవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుకను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ఇసుకను ప్రజలు తమ ఇంటి అవసరాలకు ఉపయోగించుకోవాలని వ్యాపారం చేసుకోవద్దని ఎంఎల్ఎ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు పేరకలపాడు సర్పంచ్ సాత్విక మోర కొండ ఏడుకొండలు డిప్యూటీ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు అసిస్టెంట్ జియాలజిస్ట్ వీరస్వామి మైలవరం డివిజన్ ఏఎస్ భార్గవ్ ప్రొహిబిషన్ సిఐ సత్యనారాయణ వేల్పుల వెంకటరావు కుక్కల శీను రోశయ్య అజయ్ రెడ్డి శ్రీను విజయ్ ఎర్రగొర్ల సింకా సాంబయ్య రాంబాబు మార్త నర్సింహారావు పాల్గొన్నారు.

యంగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

గుండె ఉచిత వైద్య శిబిరం

విజయవాడ : యంగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆఫ్ కిరణ్ తేజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సింగ్ నగర్‌లో ఉచిత గుండె సంబంధిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పూర్ణ హార్ట్ ఇన్స్టిట్యూట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ పూర్ణానంద ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. విఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ సిహెచ్.బాబూరావు, అమత హాస్పిటల్ అండ్ ఆన్జియో కేర్ గుంటూరు కార్డియాలజిస్ట్ డాక్టర్ ఉప్పుటూరి అంజిత్, కిరణ్ తేజ చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎమ్‌సి దాస్, ట్రస్ట్ చైర్మన్ చదలవాడ భాను ప్రసాద్, న్యూరో సర్జన్ డాక్టర్ హేమంత్ కుమార్, క్యాంప్ కో ఆర్డినేటర్, ప్రజా ఆరోగ్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్, శ్రీరామ్ విద్యా సంస్థల హెడ్ మాస్టర్ బోని సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో యువత ముఖ్యంగా నిర్మాణాత్మకమైన వయసులో ఉన్నవారు 'నిశ్శబ్ద గుండెపోటు'కు గురై మృతిచెందుతున్నారన్నారు. సేవ్ యంగ్ హార్ట్స్ ఫౌండేషన్, యుక్త వయస్సులో (30 నుండి 40 సంవత్సరాలు) ఉన్న వారిలో అవగాహన కలిగించి, వారికి గుండె పరీక్షలు నిర్వహించి వారిని నిశ్శబ్ద గుండెపోటు ప్రమాదం నుండి కాపాడేందుకు ఈ ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు. ఫౌండేషన్‌ద్వారా 7 గుండె సంబంధిత ఆరోగ్య శిబిరాలు, విజయవాడ పట్టణంలో నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 500 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారిలో 20 మందికి గుండె సంబంధిత వ్యాధి వచ్చే ప్రమాదాన్ని గుర్తించి తదుపరి పరీక్షలు కూడా నిర్వహించి డాక్టర్ల ద్వారా సలహాలు అందించామన్నారు. ఈ ఉచిత గుండె సంబంధిత ఆరోగ్య శిబిరంలో ఎత్తు, బరువు, 5 రకముల రక్త పరీక్షలు, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో సంబంధిత వ్యక్తి ఆరోగ్య పరీక్ష ఫలితాలకు డాక్టర్ సలహా జోడించి వారి వారి మొబైల్ వాట్సాప్‌కు మెసేజ్ చేయనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న వైద్యులు


వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

రింగ్ సెంటర్లో వైఎస్ఆర్ బ్యానర్లు తొలగింపు


ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో ఒకపక్క వైసీపీ మరో పక్క టిడిపి కార్యక్రమాలతో ఇబ్రహీంపట్నంలో సోమవారం రాజకీయ హీట్ పెరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటుచేసిన వేడుకలకు మాజీమంత్రి జోగి రమేష్ ఏర్పాట్లు చేయగా, మరోపక్క టిడిపి కృష్ణానది పవిత్ర సంగమం వద్ద కృష్ణ గోదావరి జలా హారతి కార్యక్రమానికి మంత్రి రావడంతో, టిడిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు భారీ ఎత్తున ఇబ్రహీంపట్నం చేరుకున్నారు. వైసీపీ నాయకులను జయంతి వేడుకలు కొంతసేపు ఆగి జరుపుకోవాలని పోలీసులు సూచించారు. మంత్రి గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తారని అక్కడ ఏర్పాటు చేసిన వైయస్ఆర్ బ్యానర్, జెండాలు మున్సిపాలిటీ సిబ్బంది చేత పోలీసులు తొలగించారు. జోగి రమేష్ వస్తున్నారన్న నేపథ్యంలో టిడిపి కార్యకర్తలు వైసిపి ఏర్పాటు చేసిన స్థలానికి చేరుకొని అంటూ నినాదాలు చేశారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో మున్సిపల్ అధికారులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించారు. దీంతో వైసిపి శ్రేణులు మున్సిపల్ అధికారుల తీరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రింగ్ సెంటర్ చుట్టూ ఎన్నో రోజులుగా వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న బ్యానర్లు తొలగించకుండా కేవలం రాజకీయ ఒత్తిడితోనే వైసిపి బ్యానర్లు తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాల్వలు శుభ్రం చేయడంలేదని వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 52వ డివిజన్‌లో కాలువలలో చెత్తా చెదారం తీయకపోవటం వల్ల దోమల వ్యాప్తి ఎక్కువగా ఉందని స్థానికులు కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) వద్ద మొరపెట్టుకున్నారు. ఆదివారం కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ప్రజాదర్బార్‌లో భాగంగా డివిజన్ పర్యటనకు వెళ్ళి పెద్దమ్మ గుడిలో స్థానికుల సమస్యలను అడగ్గా వారు మున్సిపాలిటీ వారు వ్యర్థ పదార్థాల సేకరణకు, కాల్వల్లో చెత్త తీసేవారు ఎవరు రావటం లేదని ఫిర్యాదు చేశారు. కొండ ప్రాంత ప్రజలు మనుషులుగా కనపడటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్వలో చెత్త పేరుకుపోతుందని వాటివల్ల దోమలు పెరిగిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కొండ ప్రాంతంలో చెట్లు పెరిగి పాములు వస్తున్నాయని, మంచినీటిలో నలకలు వస్తున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇక మెట్ల మార్గం చెప్పనక్కరేదని వాటిని బాగుచేయించాలని కోరారు. దీంతో కార్పొరేటర్ చంటి స్పందిస్తూ తమ ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళి తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. స్థానికులు వ్యర్థ పదార్థాలను కాలువల్లో ఎవరు వేయకూడదని వాటివల్ల కాలువలో చెత్త పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతాయని కోరారు.

వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు మురళీకృష్ణపై దాడి


ప్రజాశక్తి- వన్‌టౌన్ : వైసిపి ఆర్యవైశ్య నాయకులు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు పల్లపోతు మురళీకష్ణ (కొండపల్లి బుజ్జి)పై సోమవారం గుర్తుతెలియని దుండగులు దాడి చేశారు. దీంతో ఆయన తలకు తీవ్రగాయాలయ్యాయి. సోమవారం ఉదయం వాకింగ్‌కి వెళ్లి వస్తుండగా ఈ దాడి జరగడంతో ఆయన ముక్కుపై తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న వైసిపి నాయకులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విజయవాడ సెంట్రల్ వైసిపి సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాస్, నాయకులు పోతిన వెంకట మహేష్, ఎంఎల్‌సి రుహుల్లా, తోలేటి శ్రీకాంత్, కర్నాటి రాంబాబులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండపల్లి బుజ్జిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులను ఖండిస్తూ విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రామకృష్ణని కలిసి ఇటీవల వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. దాడులకు పాల్పడితే ప్రతి దాడులు కచ్చితంగా ఉంటాయని వెలంపల్లి హెచ్చరించారు. వైసిపి శ్రేణులు, న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలియజేశారు.


చికిత్స పొందుతున్న కొండపల్లి బుజ్జిని పరామర్శిస్తున్న వెలంపల్లి, తదితరులు

శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ కార్యక్రమం 'సాల్వ్ ఫర్ టుమారో' కోసం 100 టీమ్‌లను షార్ట్‌లిస్ట్ చేసినట్లు షోరూం మేనేజర్ పి.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ షార్ట్‌లిస్ట్‌లో స్కూల్, యూత్ ట్రాక్ నుండి ఒక్కో చోట 50 జట్లు ఉన్నాయని, వీరు ఇప్పుడు జాతీయ విద్య, ఆవిష్కరణల పోటీలో మరింతగా పోటీ పడతారు అన్నారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ యొక్క గ్లోబల్ సిఎస్ఆర్ విజన్ 'టుగెదర్ ఫర్ టుమారో! కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా యువతకు విద్య, ఉపాధి కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.

మాజీ సర్పంచ్ ఇనుగంటి మృతి



ప్రజాశక్తి - గంపలగూడెం : పెద్ద కొమెర గ్రామ మాజీ సర్పంచ్ ఇనుగంటి రాంబాబు (60) మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజులుగా హైదరాబాద్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, సోమవారం ఉదయం తుది శ్వాస విడిచారు. రాంబాబు పెద్ద కొమర గ్రామ మూడో సర్పంచ్‌గా 2006 నుండి 11 వరకు మండల టిడిపి అధ్యక్షునిగా రెండు పర్యాయాలు కొనసాగారు. మృతుడు రాంబాబుకు భార్య, ముగ్గురు కుమార్తెలు. స్వగ్రామమైన పెద్ద కొమెరలో అంత్యక్రియలు నిర్వహించారు. రాంబాబు మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మీసాల గోపాలకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి జె.వెంకటేశ్వరరావు, ఎన్.జె.చారి, దివ్వెల నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, సీనియర్ నాయకులు సిహెచ్. రాజేశ్వరరావు, వై.పుల్లయ్య చౌదరి, మాజీ జెడ్పిటిసి డివి.కృష్ణారావు, వివిధ గ్రామాల టిడిపి నాయకులు నివాళులర్పించారు.

ఎంఎల్‌సికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి- భవానీపురం : జనసేన పార్టీ నాయకులు పి.హరి ప్రసాద్ శాసన మండలి సభ్యునిగా ధ్రువీకరణ పత్రం అందుకున్న నేపథ్యంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, 42 డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరు పతి అనూష సోమవారం ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

నోట్‌బుక్స్, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ మంచం భాస్కర వెంకట దత్తాత్రేయ శర్మ జయంతి సందర్భంగా మంచం వెంకట సుబ్రహ్మణ్యం, కుమార్తెలు లక్ష్మీ నాగవల్లి అన్నపూర్ణ ఆధ్వర్యంలో సోమవారం అడపా రాములు ప్రాథమిక పాఠశాల, చేపల మార్కెట్‌లోని శ్రీ బసవ అప్పలస్వామి మునిసిపల్ పాఠశాల, బ్రాహ్మణ వీధిలోని భాయి కనకయ్య మెమోరియల్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) పాల్గొని దత్తాత్రేయ శర్మ కుటుంబ సభ్యులు మున్సిపల్ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. శారద కళా సమితి అధ్యక్షులు డోగుపర్తి శంకర్రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రియాంక పాల్గొన్నారు.